## 335 వ అధ్యాయం

## ٣٣٥ - بَابُ تَحْرِيمِ امْتِنَاعِ الْمَرْأَةِ مِنْ فِرَاشِ زَوْجِهَا إِذَا دَعَاهَا وَلَمْ يَكُنْ لَهَا عُذْرٌ شَرْعِيٌّ

## భర్త తనను పడక మీదకు పిలిచినప్పుడు షరీఅత్ పరమైన కారణమేదీ లేకపోయినప్పటికీ పడకమీదకు వెళ్ళటానికి భార్య నిరాకరించటం నిషిద్ధం

١٧٥١ - عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِذَا دَعَا الرَّجُلُ امْرَأَتَهُ إِلَى فِرَاشِهِ فَأَبَتْ، فَبَاتَ غَضْبَانَ عَلَيْهَا، لَعَنَتْهَا الْمَلَائِكَةُ حَتَّى تُصْبِحَ» متفقٌ عليه. وفي رواية: حَتَّى «تَرْجِعَ».

1751. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మనిషి తన భార్యను పడకమీదకు పిలవగా ఆమె నిరాకరించినందుకు అతను ఆమె మీద అలిగిన స్థితిలో రాత్రిగడిపితే తెల్లవారే వరకూ దైవదూతలు ఆమెను శపిస్తూ ఉంటారు. (బుఖారీ-ముస్లిం) వేరొక ఉల్లేఖనంలో “ఆమె తిరిగి (భర్త దగ్గరకు) వెళ్ళనంతవరకూ (దైవ దూతలు శపిస్తూ ఉంటారు)” అని ఉంది.

*(సహీహ్ బుఖారీలోని బదవుల్ ఖల్ఖ్ ప్రకరణం-సహీహ్ ముస్లింలోని నికాహ్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

పడక మీదకు పిలవటమంటే రాత్రిపూట తోడుగా పడుకోవటం కోసమో లేక సంభోగం కోసమో పిలవటమని భావం. పగలయినా, రాత్రయినా భర్త తన లైంగిక కోర్కెలు తీర్చుకోవటం కోసం పడకమీదకు పిలిస్తే భార్య నిరాకరించరాదు. షరీఅత్ పరమైన కారణ మేదయినా ఉంటే అది వేరే విషయం. ఉదా: రమజాన్ మాసంలో ఉపవాసం ఉన్నప్పుడు, వ్యాధికి లోనై ఉన్నప్పుడు, లేక రుతుస్రావానికి లోనై ఉన్నప్పుడు ఆమె నిజంగా భర్త ముచ్చట తీర్చలేదు. ఈ విధమైన షరీఅత్ పరమైన కారణమేదీ లేకుండా భర్త కోరికను నిరాకరిస్తే మాత్రం ఆమె దైవదూతల శాపానికి అర్హురాలవుతుంది. పురుషుని దృష్టి పరస్త్రీల మీద పడకూడదన్న ఉద్దేశ్యంతోనే భార్యకు ఇంతగా తాకీదు చేయటం జరిగింది. స్త్రీ గనక భర్త కోర్కెను తీర్చకపోతే అతను పెడదారులు తొక్కే ప్రమాదముంది.